
https://vijayamdaily.com
# విజయం
అక్షర సమరానికి నాంది..
పేజీలు : 08
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
ఆదివారం / ఏప్రిల్ 23/ 2023
https://vijayamdaily.com



# వాడవాడల అలయ్..బలయ్..

## అందరి నోట ఈద్ ముబారక్



- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రంజాన్ పండుగ వేడుకలు
- ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లీం సోదరులు
- అభినందనలు, శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు

3లో..

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

ముస్లీం, మైనార్టీ సోదరులకు అత్యంత ఇష్టమైన పండుగా రంజాన్.. నెల రోజుల పాటు కఠోర దీక్ష చేస్తూ నీళ్లు తాగకుండా కఠోర ఉపవాసాలు చేస్తూ ఎంతో నియమనిష్టలతో ప్రార్థనలు చేసే రంజాన్ మాసం ముగింపు సందర్భంగా చేసే రంజాన్ పర్వదినంను ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ముస్లీం, మైనార్టీలు ఘనంగా జరుపుకున్నారు. శుక్రవారం రాత్రి నెలవంక కనిపించడంతో దేశ వ్యాప్తంగా శనివారం రంజాన్ వేడుకలను జరుపుకున్నారు. కాగా తెల్లవారుజామున 4గంటలకు ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లీం సోదరులు, ఆ తరువాత 7గంటల నుంచి మరోసారి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ముస్లీం సోదరులందరు అలయ్ బలయ్ చేసుకుంటూ అలింగనం చేస్తూ ఈద్ ముబారక్ చెప్పుకుంటూ పరస్పర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. దీంతో ఈద్గాలు ముస్లీం సోదరలు కళకళలాడాయి. ఖమ్మం రూరల్ మండలంలోని బారుగూడెం వద్ద ఉన్న ఈద్గ వద్ద భారీగా ముస్లీ సోదరులు హాజరైయ్యారు.



## ముస్లింల అభివృద్ధికి రూ.వేల కోట్ల నిధులు

- మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుంది..
- పండుగలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుంది..
- దేశంలోనే తెలంగాణలో మాత్రమే సర్వమత సామరస్యం పరిఢవిల్లుతుంది..
- ఖమ్మంలోని ఈద్గా లో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న మంత్రి పువ్వాడ..ముస్లిం లకు రంజాన్ శుభాకాంక్షలు




### కార్పొరేట్, మతతత్వ ఎజెండా

# దేశానికే ప్రమాదం

- అదానీ అక్రమాలపై సమాధానం ఇవ్వడంలో మోడీ విఫలం
- ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తున్న పాలకులు
- కేంద్ర విధానాలపై ప్రజలను సమీకరించి పోరాడాలి
- విలేకర్ల సమావేశంలో సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని

4లో..

### పేదలు అభివృద్ధి చెందటమే

# కాంగ్రెస్ సిద్ధాంతం

- ఈడీ,ఐటీ,జీఎస్టీ దాడులతో ప్రజా సమస్యలు పక్కదారికి పట్టిస్తున్న బిజెపి,టీఆర్ఎస్
- మిషన్ భగీరథ, చెరువుల పూడిక తీత పేరిట రాష్ట్రంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగింది..
- చౌటపల్లి గ్రామంలో హాథ్ సే హాథ్ జోడో యాత్రలో టీపిసిసి సభ్యులు రాయల

3లో..



**ఖాళీల వివరాలు :**

ఖమ్మం: స్టాఫ్ రిఫోర్టర్, ఖమ్మం ఆర్‌సి ఇన్‌చార్జ్, ఖమ్మం నగరం,కార్పొరేషన్, క్రైమ్, ఎడ్యూకేషన్.
పాలేరు: నేలకొండపల్లి, ఖమ్మం రూరల్.
మధిర: ముదిగొండ, బోనకల్, చింతకాని, మధిర టౌన్, మధిర ఆర్‌సి ఇన్‌చార్జ్.
సత్తుపల్లి: సత్తుపల్లి ఆర్‌సి ఇన్‌చార్జ్. సత్తుపల్లి టౌన్, ఎడ్యూకేషన్ పెనుబల్లి, వేంసూర్, కల్లూర్.
వైరా: వైరా ఆర్‌సి ఇన్‌చార్జ్. వైరా టౌన్,సుజాత నగర్, కొణిజర్ల, కారేపల్లి.

**విలేకర్లు కావలెను**

www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది

సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు, నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక ఆహ్వానం పలుకుతోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు అసక్తి గల వారు సంప్రదించగలరు.

సంప్రదించాల్సిన నెంబర్: 9346985298,9177450436

# ఖమ్మంలో 24న నిరుద్యోగ నిరసన ర్యాలీ

**హాజరుకానున్న పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి మండల కార్యకర్తలకు కాపా సుధాకర్ పిలుపు**

**తల్లాడ ఏప్రిల్ 22 (విజయం న్యూస్)**

తెలంగాణ రాష్ట్రంలో పేపర్ లీకేజీతో విద్యార్థులు, నిరుద్యోగుల జీవితాలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆటలాడుకుంటున్నాయని, ఆ పేపర్ లీకేజీకి సంబంధించిన నిందితులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 24న కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు మాజీ మంత్రి, ఏఐసీసీ సభ్యులు సంభాని చంద్రశేఖర్ తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పడి 9ఏళ్ళు కావస్తున్నా దేశ, రాష్ట్ర ప్రజల జీవితాల్లో మార్పులు రాలేదని, దేశ ప్రజలందరు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గెలిచిన తరువాత లక్షల్లో ఉద్యోగాలు ఇస్తామని, నిరుద్యోగులందరికి ఉద్యోగం వస్తుందని, ఉద్యోగం రాని వారికి రూ.3016 నిరుద్యోగ భృతి ఇస్తామని



ప్రకటించారని అన్నారు. ప్రచార ఆరాటమే తప్ప ఇప్పటి వరకు ఒక్క ఉద్యోగం ఇచ్చింది లేదన్నారు. అంతే కాకుండా ఉద్యోగ పరీక్షలంటూ ప్రకటనలు చేసిన ప్రభుత్వం ఆ తరువాత డ్రామాలు ఆడుతూ మోసం చేసిందన్నారు. మభ్యపెట్టే కార్యక్రమమే తప్ప మరొకటి లేదని, నిరుద్యోగుల పక్షాన కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని, అందులో భాగంగానే ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలో ఈ నెల 24న నిరుద్యోగుల సమస్యల కోసం నిరుద్యోగర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ దీక్షకు నిరుద్యోగులు, విద్యార్థులు, ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున హాజరయ్యి విజయవంతం చేయాలని తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ కోరారు.



## రంజాన్ వేడుకల్లో ఎస్సై సురేష్

**తల్లాడ ఏప్రిల్ 22 (విజయం న్యూస్)**

తల్లాడ మండల కోఆప్షన్ సభ్యులు షేక్. ఈసూబ్, రిపోర్టర్ మేహరాజ్ గృహంలో శనివారం జరిగిన రంజాన్ వేడుకల్లో తల్లాడ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ పి. సురేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులందరికీ ఆయన రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఆయనతోపాటు జర్నలిస్టులు హాజరై వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లాడ ఏ ఎస్ ఐ సాంబశివరావు, తల్లాడ జర్నలిస్టులు గుడిపల్లి నారాయణ, గొర్ల బాబురావు, ప్రశాంత్ చెర్రీ, గింజుపల్లి వేణు, ప్రసాద్, రవి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ విప్లవ మార్గదర్శి లెనిన్

## - సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు



**ఖమ్మం, ఏప్రిల్ 22(విజయంన్యూస్):**

ప్రపంచవ్యాప్తంగా ఇప్పటివరకు జరిగిన ప్రతి ప్రజా ఉద్యమంలో, మనిషి తన విముక్తి కోసం సాగించిన ప్రతి విప్లవ పోరాటంలో లెనిన్ మార్గదర్శిగా నిలిచాడని సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు అన్నారు. స్థానిక సుందరయ్య భవన్‌లో సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన లెనిన్ 153వ జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. లెనిన్ తాను జీవించిన 54 సంవత్సరాల కాలంలో నిత్యం పీడిత ప్రజల కోసం ఆలోచించాడని, ప్రజలు సుఖ సంతోషాలతో జీవించేందుకు అవసరమైన ఒక నూతన సామాజిక వ్యవస్థను నిర్మించేందుకు కృషి చేశారని తెలిపారు. అందుకోసం అవసరమైన సైద్ధాంతిక కార్యాచరణను, విప్లవ కార్యాచరణను ఆయన రూపొందించారని అన్నారు. వీటి ఆధారంగా విప్లవాన్ని విజయవంతం చేశారని అన్నారు. విప్లవం విజయవంతమైన తర్వాత ప్రజల జీవన ప్రమాణాలను పెంచేందుకు అవసరమైన ప్రజా ప్రణాళికలను ఆయన రూపొందించారని తెలిపారు. కేవలం ఒక దేశ విప్లవ కార్యక్రమాన్నే కాక, ప్రపంచంలోని అనేక దేశాల ముఖ్యంగా వలస విముక్తి పోరాటాల కార్యక్రమాలకు లెనిన్ మార్గదర్శిగా నిలిచాడని అన్నారు. లెనిన్ నిర్మించిన తొలి సోషలిస్టు సోవియట్ యూనియన్ దేశం భారతదేశానికి అనేక విధాలుగా సహాయ సహకారాలను అందించిందని తెలిపారు. ప్రస్తుతం దేశంలో ముందుకు వస్తున్న విద్వేష రాజకీయాలను ఎదిరించే పోరాటాలలో లెనిన్ స్ఫూర్తిదాయకంగా నిలుస్తాడని అన్నారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) జిల్లా కమిటీ లెనిన్‌కు ఘన నివాళి అర్పించింది. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వరరావు, వై.విక్రం, భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు, జిల్లా కమిటి సభ్యులు యర్రా శ్రీనివాసరావు, బందారు రమేష్, మేరుగు సత్యనారాయణ, బండి పద్మ, దొంగల తిరుపతిరావు, మడుపల్లి గోపాల్‌రావు, కొండబోయిన నాగేశ్వరరావు, మాదినేని రమేష్, పి.రమ్య, గుడవర్తి నాగేశ్వరరావు, తాళ్ళపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా భక్తి శ్రద్ధలతో రంజాన్ పండుగ..

### ప్రత్యేక ప్రార్థనలతో ఈద్గాలు కిటకిట

**చంద్రుగొండ,ఏప్రిల్ 22(విజయం న్యూస్):**

భక్తి శ్రద్ధలతో రంజాన్ పండుగ ఘనంగా జరుపుకున్నారు. శనివారం గ్రామ శివారులోని ఈద్గాల వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక టెంట్లలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముస్లిం మత పెద్దలు తమ మతం. రంజాన్ పండుగ విశిష్టతకు వివరించారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఈద్గాల వద్దకు వచ్చిన అన్ని పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆలింగనం ద్వారా పండుగ శుభాకాంక్షలు, అభినందలు తెలియజేశారు. తిప్పనపల్లి ఈద్గా వద్ద జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ రసూల్ ప్రత్యేక ప్రార్థనలు చేసి, పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లింలు తమ ఇండ్ల వద్ద ప్రత్యేకంగా ప్రముఖులను, ఆత్మీయులను పిలిచి తేనేటి విందులను ఏర్పాటు చేశారు.

# మండలంలో గాలివాన బీభత్సం

**కూలిన ఇల్లు, రాలిన మామిడికాయలు**

**కరెంటు సరఫరాకు తీవ్ర అంతరాయం**

**చంద్రుగొండ,ఏప్రిల్ 22 (విజయం న్యూస్ ):**

అర్ధరాత్రి గాలివాన మండలంలో భీభత్సం సృష్టించింది. వివరాలు ఇలా ఉన్నాయి.... మండల వ్యాప్తంగా చంద్రుగొండ మండలం తిప్పనపల్లి గ్రామానికి చెందిన సయ్యద్ మసూద్ అలీ రేకుల ఇంటిలో నిద్రిస్తుండగా శుక్రవారం అర్ధరాత్రి నుండి శనివారం తెల్లవారుఝాము వరకు గాలివాన కురవడంతో రేకులు మొత్తం దూరంగా పడిపగిలిపోయినాయి. ఇంట్లో వస్తువులు(నిత్యవసర సరుకులు) తడిసి ముద్దయినాయి. సుమారు రూ.50వేల వరకు ఆస్తినష్టం వాటిల్లిందని, తనను ఆదుకోవాలని బాధితుడు అధికారులను కోరాడు. అయ్యన్నపాలెంలో రాలిన మామిడి కాయలు గ్రామంలో ఈదురు గాలితో కూడిన వాన అర్ధరాత్రి ఒక్కసారి రావడంతో కోతకు వచ్చిన మామిడి కాయలు నేలమట్టమైనాయి. అయ్యన్నపాలెం గ్రామానికి చెందిన సరుకుళ్ల వాసుకు చెందిన ఏడు ఎకరాల



మామిడి తోటలో మామిడి కాయలు పూర్తిగా నేలమట్టమైనాయి. సుమారు రూ.1.50లక్షల పంటనష్టం వాటిల్లిందని బాధిత రైతు తెలిపాడు. అదేవిధంగా మండలంలోని దాదాపు అన్ని గ్రామాలకు కరెంటు సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. తిప్పనపల్లి గ్రామానికి వెళ్లే కరెంటు సరఫరా స్థంభాలు రెండు విరగటంతో రోజంతా కరెంటు లేకుండా గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కోతకు వచ్చిన వరిపైరు సైతం గింజలు రాలినాయని రైతులు వాపోతున్నారు. అధికారులు గ్రామాల్లో తిరిగితే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని మండల వాసులు తెలుపుతున్నారు.



# వాడవాడల అలయ్..బలయ్



## మొదటి పేజీ తరువాయి..

ఇక్కడకు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హాజరై ముస్లీ సోదరులను అలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖలకు పనిచేసే చైర్మన్లు ఈద్గాల వద్దకు వెళ్లి ముస్లీం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. దీంతో ఎక్కడ చూసి ఈద్ ముబారక్, రంజాన్ శుభాకాంక్షలు అంటూ ముస్లీం సోదరలుతో పాటు ప్రజలు కూడా రంజాన్ పర్వదినంను ఘనంగా జరుపుకున్నారు.

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లీంల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ నిరంతరం కృషి చేస్తున్నారని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్పష్టం చేశారు. రంజాన్ పండుగ సందర్భంగా గోల్లగుడెం ఈద్గా నందు ప్రార్థనలో పాల్గొని నమాజ్ చేశారు. అనంతరం ముస్లిం సోదరులను ఆత్మీయ ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ.. రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనది, అల్లా దయతో ప్రజాలంతా సుఖసంతోషాలతో ఉండాలని, అల్లా బోధనలు సమాజానికి ఆదర్శమన్నరు. సమాజానికి ఉపయోగడే అల్లా బోధనలను ప్రతీ ఒక్కరూ పాటించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం అన్ని వర్గాల పండుగలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నదని, తెలంగాణ రాష్ట్రంలో సర్వమత సామరస్యంతో ఉందన్నారు. ముస్లింల అభివృద్ధికి రూ.వేల కోట్ల నిధులు, మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తూ సీఎం కేసీఆర్ పరిపాలన దేశానికి రోల్‌మోడల్‌గా నిలిచిందన్నారు. గతంలో ఉన్న ప్రభుత్వాలు మైనార్టీలను ఓటు బ్యాంక్ లా మాత్రమే చూశారని, మైనార్టీల సంక్షేమాన్ని ఏనాడూ పట్టించుకోలేదన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే సర్వమత సామరస్యం పరిఢవిల్లుతున్నదని, భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలిచే విధంగా ప్రభుత్వం కుల, మతాలకు అతీతంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి అమలు చేస్తున్నదన్నారు. తెలంగాణ వచ్చాక ప్రభుత్వమే ప్రజల పండుగలు నిర్వహించే గొప్ప సంస్కృతిని సీఎం కేసీఆర్ మొదలుపెట్టారని, గంగా జమునా తేహజీబ్ సంస్కృతికి తెలంగాణ నేల ప్రసిద్ధి అన్నారు. లౌకికవాదాన్ని, మత సామరస్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, విద్య, ఉపాధితో పాటు పలు రంగాల్లో ఆసరానందిస్తూ ప్రభుత్వం ముస్లింలకు భరోసాగా నిలిచిందన్నారు. స్వయం



పాలనలో గడచిన తొమ్మిదేండ్ల కాలంలో మైనారిటీ సంక్షేమం, అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం దాదాపు రూ. 13 వేల కోట్లు కేటాయించి ఖర్చు చేస్తున్నదని, మైనారిటీల అభివృద్ధి కోసం అమలు చేస్తున్న పలు పథకాలు, ప్రగతి కార్యాచరణ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. మైనార్టీల అభివృద్ధి సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ గారు నిరంతర కృషి చేస్తున్నారని, తెలంగాణలో అమలవుతున్న ముస్లిం మైనారిటీ అభివృద్ధి మోడల్‌ను దేశవ్యాప్తంగా విస్తరింపచేసేందుకు కృషి చేస్తున్నారన్నారు. ముస్లింలకు షాదీముబారక్, మైనార్టీ కార్పొరేషన్ ద్వారా రుణాలు, రంజాన్ కానుకగా దుస్తులు పంపిణీ, 408 మైనార్టీ గురుకుల పాఠశాలలను నెలకొల్పిన ఘనత కేసీఆర్ దే అని వివరించారు. హైదరాబాద్‌లో అంతర్జాతీయ ప్రమాణాలతో ఇస్లామిక్ సెంటర్ కమ్ కన్వెన్షన్ హాల్ నిర్మాణానికి కోకాపేటలో 10 ఎకరాల స్థలం కేటాయించి భవన నిర్మాణానికి రూ.40కోట్లు మంజూరు చేయడం జరిగిందని, వక్ఫ్‌బోర్డులో నిర్మాణాలు, మరమ్మతుల కోసం రూ.53కోట్లు గ్రాంట్‌గా ప్రభుత్వం అందించిందన్నారు. రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఏర్పాటు చేయడమే కాకుండా దాని నిర్వహణకు రూ.40కోట్లు కేటాయించడం జరిగిందని, తెలంగాణ ప్రభుత్వ హయాంలోనే అన్ని వర్గాలకు సముచిత న్యాయం చేసిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా గౌరవిస్తున్న కేసీఆర్ ని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకునే బాధ్యత మనపైనే ఉందన్నారు. ఈ సందర్భంగా ఈద్గా చుట్టూ ప్రహరీ నిర్మించాలని పలువురు ముస్లిం మత పెద్దల విజ్ఞప్తి మేరకు స్పందించిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆయా నిర్మాణంకు అయ్యే ఎస్టిమేషన్ ను తయారు చేయించి తన సీడీపీ నిధుల నుండి అయ నిర్మాణం ను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఆనందోత్సహాలతో కుటుంబసమేతంగా రంజాన్ పండుగను జరుపుకోవాలని, ముస్లిం సోదర, సోదరీమణులకు మరోసారి ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# పేదలు అభివృద్ధి చెందటమే కాంగ్రెస్ సిద్ధాంతం

(కూసుమంచి-విజయంన్యూస్)

పేదలు అభివృద్ధి చెందటమే కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతమని పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు అన్నారు. నిరుపేదల సంక్షేమం కోసం అనేక ప్రభుత్వ సంక్షేమ పతకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. నిరుపేదలకు మేలు చేసిన పార్టీ, ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వమేనని గుర్తు చేశారు. పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం చౌటుపల్లి గ్రామంలో శనివారం టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు హాథ్ సే హాథ్ జోడో యాత్రను నిర్వహించారు. అందులో భాగంగా ప్రజా సమస్యలు తెలుసుకుంటూ, వరంగల్ డిక్లరేషన్ విసృతంగా ప్రచారం చేస్తూ,రాహుల్ గాంధీ ఇచ్చిన సందేశాన్ని విసృతంగా ప్రచారం చేస్తూ ముందుకు సాగుతుండగా ప్రజలు బ్రహ్మరథం పట్టారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలు తగ్గాలంటే బీజేపీని ఓడించాలి. కాంగ్రెస్ ను గెలిపించాలని కోరారు. అధికారంలోకి వస్తే మూడు ఎకరాల భూమిని పేదలకు



ఉచితంగా పంపిణీ చేస్తామన్న హామీని విస్మరించిన టీఆర్ఎస్ సర్కారుకు బుద్ధి చెప్పాలన్నారు. ఈడీ,ఐటీ,జీఎస్టీ దాడులతో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ప్రజా సమస్యలు పక్కదారికి పట్టిస్తున్నాయని ఆరోపించారు. మిషన్ భగీరథ, చెరువుల పూడిక తీత పేరిట రాష్ట్రంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందన్నారు. రాజకీయాలకు,ఎన్నికల ప్రయోజనాలకు అతీతం ఈ యాత్ర కొనసాగుతుందని, ప్రజల సమస్యలను తెలుసుకుని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి అమలు చేయించడం, లేదంటే కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజా సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. పేదల కోసం కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మొక్కా శేఖర్ గౌడ్, ఉపాధ్యక్షులు నాగిరెడ్డి రమేష్ రెడ్డి, మండల నాయకులు యడవల్లి రాంరెడ్డి, పెంద్ర అంజయ్య,దాసరి వెంకన్న, బొంగా నాయక్, ఎన్ఎస్ యూఐ జిల్లా నాయకులు గుగులోతు మోహన్, బానోతు హరినాథ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రామక్రిష్ణ, పెద్దిరెడ్డి, రాజు తదితరులు హాజరైయ్యారు.





# మంత్రి పువ్వాడను మర్యాదపూర్వకంగా కలిసిన దళితరత్న అవార్డు గ్రహీత కొరిపల్లి

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**

తనకు దళితరత్న అవార్డు దక్కడం పట్ల మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, దళిత రత్న అవార్డు గ్రహీత కొరిపల్లి శ్రీనివాస్ శనివారం రాష్ట్ర రావణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ని వీడీవోస్ కాలనీ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొరిపల్లి శ్రీనివాస్ కి శాలువాకప్పి పుష్పగుచ్చం ఇచ్చి సన్మానించరు. కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ.. పేద, సామాన్య ప్రజల పక్షాన మరియూ బడుగు బలహీన వర్గాల కోసం చేసిన సేవలను ప్రభుత్వం గుర్తించి దళితరత్న అవార్డును ప్రధానం చేసినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ కి, అందుకు సహకరించిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర రాజధానిలో భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 125 అడుగుల విగ్రహాన్ని ప్రతిష్టించి, తెలంగాణ సచివాలయానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరును నామకరణ చేసినందుకు ముఖ్యమంత్రి కలవకుంట్ల చంద్రశేఖర రావుకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిగ హక్కుల దండోరా జిల్లా కమిటీ నాయకులు గొల్లమందల నరసింహారావు, కనకపుడి వీరస్వామి మాదిగ, సక్కుర్తి కోటేశ్వరావు మాదిగ, దుప్పపల్లి శ్రీను మాదిగ, జంగం వెంకయ్య మాదిగ, జరిపోతు నరేష్ మాదిగ, కొల ప్రభాకర్ మాదిగ, బంక వెంకన్న మాదిగ, గంగు బుడగ జంగం కలకోటి నాగేశ్వరరావు మాదిగ తదితరులు పాల్గొన్నారు

# కార్పొరేట్, మతతత్వ ఎజెండా దేశానికే ప్రమాదం

ఖమ్మం, ఏప్రిల్ 22(విజయంన్యూస్):

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్పొరేట్, మతతత్వ ఎజెండా దేశానికే ప్రమాదకరమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం విమర్శించారు. శనివారం ఖమ్మం సుందరయ్య భవనంలో పార్టీ రాష్ట్ర కమిటి సభ్యురాలు మాచర్ల భారతి అధ్యక్షతన జరిగిన సిపిఎం జిల్లా కమిటి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇటీవల కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ వల్ల పేదలకు ఎలాంటి ప్రయోజనం కలగలేదన్నారు. ఎలాంటి చర్చ లేకుండానే పార్లమెంట్ ఆమోదించిందని అన్నారు. ప్రజలకు ఉపాధి అవకాశాలను మెరుగుపర్చలేదని, నిరుద్యోగం తీవ్రంగా వున్నా, తగ్గించే చర్యలు చేపట్టలేదని విమర్శించారు. అదానీ అక్రమాలపై హిండెన బర్గ్ నివేదిక యిచ్చినా, దానిపై పార్లమెంట్‌లో చర్చ జరగలేదన్నారు. ప్రతిపక్ష సభ్యులు అడిగిన ప్రశ్నలు అదానీ-ప్రధాని మధ్య సంబంధంపై సమాధానం యివ్వడంలో మోడీ విఫలమయ్యారని చెప్పారు. ఇటీవల యు.పి.లో పోలీసుల ముందే ఓ వ్యక్తిని హత్య చేశారని అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో ప్రజాస్వామిక హక్కులు కాలరాయబడుతున్నాయని, పోలీసుల రాజ్యం నడుస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. అప్రజాస్వామిక పాలన సాగుతుందని చెప్పారు. పాఠ్య పుస్తకాల నుంచి గాంధీ, అబ్దుల్ కలామ్ ఆజాద్, నెహ్రూ వంటి స్వాతంత్ర్య సమరయోధుల చరిత్రను తొలగిస్తున్నారని అన్నారు. వారిని బిజెపి గౌరవించడం లేదన్నారు. లౌకికకతత్వంపై దాడి చేస్తుందని విమర్శించారు. గవర్నర్ వ్యవస్థ ద్వారా ప్రతిపక్ష రాష్ట్ర ప్రభుత్వాలను అస్థిరపర్చేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందని చెప్పారు. కేరళలో ప్రజలకు నాణ్యమైన విద్య అందించే విధానం అమల్లో ఉందన్నారు. డిజిటల్ విద్య పేదలకు అందుతుందని వివరించారు. విశ్వ విద్యాలయాల వరకు నాణ్యమైన విద్యను అందించేందుకు కేరళ అసెంబ్లీ బిల్లులను పంపినా, గవర్నర్ వాటిని ఆమోదించడం లేదన్నారు. తెలంగాణ, తమిళనాడులలోనూ యిదే పరిస్థితి ఉందని చెప్పారు. బిజెపిని వ్యతిరేకిస్తున్న బి.ఆర్.ఎస్.తో రాజకీయంగా స్నేహంగా ఉంటామని తమ్మినేని చెప్పారు. అదే సమయంలో ఇచ్చిన హామీలు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తామన్నారు. బి.ఆర్.ఎస్. తప్పులను విమర్శిస్తాం, ఒప్పులను సమర్థిస్తామని అన్నారు. రాష్ట్రంలో బిజెపి బలపడాలని చూస్తోందని చెప్పారు. ఇతర పార్టీల వారిని ప్రలోభాలకు గురిచేసి, బెదిరించి చేర్చుకోవడానికి ప్రయత్నిస్తుందని అన్నారు. ఢల్లీలో కేజ్రీవాల్, మనీష్ సిసోడియాపై సిబిఐ దాడులు, ఇక్కడ కవిత ఇ.డి. విచారణ అందులో భాగమని చెప్పారు. బిజెపిని అడ్డుకోవడమే తమ లక్ష్యమ న్నారు. మునుగోడు ఎన్నికల్లో బి.ఆర్.ఎస్.తో కల్సి పనిచేశామని అన్నారు. ఆ తర్వాత తమతో కల్సి పనిచేస్తామంటూ కె.సి.ఆర్.ప్రకటించారంటూ గుర్తు చేశారు. బిజెపి వ్యతిరేక పోరాటాన్ని బలపర్చాలని, అందుకే బి.ఆర్ ఎస్‌తో సానుకూలంగా ఉన్నామని చెప్పారు. భవిష్యత్‌లో సీట్ల పొత్తు ఉండే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో 22 జిల్లాల్లో 50 వేల మంది గుడిసెలు వేసుకున్నారని అన్నారు. కోరుట్ల, పెద్దపల్లి, హన్మకొండ, వరంగల్, భూపాలపల్లి ప్రాంతాల్లో గుడిసెవాసులపై పోలీసులు దాడులు చేస్తున్నారని చెప్పారు. గుడిసెలు వేసే ఉద్యమం ఉధృతం చేస్తామని, ప్రభుత్వ భూములను ఆక్రమిస్తామని అన్నారు. అన్ని జిల్లాల్లో వచ్చే నెలలో సిపిఎం నాయకుల పర్యటనలు వుంటాయని, అవసరమైతే పొలిట్‌బ్యూరో సభ్యులు కూడా పాల్గొంటారని వివరించారు. గుడిసెలకు పట్టాలివ్వాలంటూ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతామన్నారు. కానీ ప్రభుత్వం నిర్బంధం మోపుతుందని విమర్శించారు. 58 జి.ఓ. ప్రకారం పేదలకు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి.సుదర్శన్‌రావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, కళ్యాణం వెంకటేశ్వరరావు, బొంతు రాంబాబు, బండి రమేష్, సిహెచ్.కోటేశ్వరరావు, భూక్యా వీరభద్రం, వై.విక్రం తదితరులు పాల్గొన్నారు.



# రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదు

## కిసాన్ మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి

## పాలేరులో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన బీజేపీ

**(కూసుమంచి-విజయంన్యూస్)**

ఖమ్మం జిల్లా వ్యాప్తంగా టిఆర్ఎస్ శాసనసభ్యులు వద్ద కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నామని చెప్పి కొబ్బరికాయలు కొట్టి రిబ్బన్లు కట్ చేసి రైతులను మండుటెండలో ఇబ్బందులకు గురి చేస్తున్నారని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి ఆరోపించారు. పాలేరు ఐకెపి కేంద్రంలో శాసనసభ్యుడు కందాల ఉపేందర్ రెడ్డి వారం రోజుల క్రితం హంగు ఆర్భాటాలతో కొబ్బరికాయలు కొట్టి ఐకెపి కేంద్రాన్ని ప్రారంభించారని, కానీ మిల్లర్స్ అలాట్మెంట్ లేని కారణంగా ఒక్క లోడు కూడా ఐకెపి కేంద్రం నుండి బయటికి రాలేదని శ్రీధర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రి కురిసిన అకాల వర్షానికి వడ్లు తడిసి ముద్దయ్యాయని జిల్లావ్యాప్తంగా శాసనసభ్యులు మిల్లర్లతో కుమ్మక్కై కొనుగోలు కేంద్రాలలో కాంటాలు వేయకుండా రైతులను మోసం చేస్తున్నారని శ్రీధర్ రెడ్డి ఆరోపించారు. పాలేరు ఐకెపి కేంద్రాన్ని బిజెపి కిసాన్ మోర్చా నాయకులతో కలిసి సందర్శించిన ఆయన రైతులతో మాట్లాడారు. కొనుగోళ్ల విషయంలో తమను మోసం చేస్తున్నారని ఆరోపిస్తూ రైతులు ఐకెపి కేంద్రంలో వడ్లను తగలబెట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో అక్కడికి చేరుకున్న తహసిల్దార్ ఏపీవోలతో శ్రీధర్ రెడ్డి రైతుల పక్షాన వాగ్వాదానికి దిగారు. వెంటనే మిల్లులను అలాట్మెంట్ చేసి కొనుగోలు ప్రారంభం చేయకపోతే ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పాలేరు అసెంబ్లీ కన్వీనర్ మేక సంతోష్ రెడ్డి బిజెపి జిల్లా అధికార ప్రతినిధి రామ్మోహన్ రెడ్డి బిజెపి జిల్లా కార్యదర్శి హటియా నాయక్ బిజెపి మండల అధ్యక్షుడు బజ్జూరి మల్లారెడ్డి ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గడ్డం వెంకటేశ్వర్లు బిజెపి మండల ప్రధాన కార్యదర్శి రాసాల రవి దామల్ల ప్రభాకర్ బిజెపి సీనియర్ నాయకులు దాసరి వెంకటేశ్వర్లు కోడి వెంకన్న శంకర్ నాయక్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మోడీ.. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలెక్కడ..?

- **కేసీఆర్.. ఇంటికో ఉద్యోగం ఎక్కడ?.**
- **నియామకాలు కోరుతూ 24న ఖమ్మంలో -**
- **కాంగ్రెస్ నిరుద్యోగ నిరసన దీక్ష**
- **కాంగ్రెస్ తోనే ఉద్యోగాలు ఉపాధి**
- **ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ జావేద్**

**ఖమ్మం, ఏప్రిల్ 22(విజయం న్యూస్)**

దేశం 10 ఏళ్లుగా ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య నిరుద్యోగం. కేంద్రంలో బీజేపీ నరేంద్ర మోడీ రాష్ట్రంలో టీఆర్ఎస్ కేసీఆర్ అధికారంలోకి వచ్చాక నియామకాలు పూర్తిగా నిలిచిపోయాయని, ఇప్పటి వరకు వెయ్యి ఉద్యోగాలను కూడా ప్రకటించలేదని, మోడీజీ ఎక్కడ రెండు కోట్ల ఉద్యోగాలు ఎక్కడికిపోయాయని ఖమ్మం నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహ్మద్ జావేద్ ప్రశ్నించారు. ఖమ్మంలో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 2014 ఎన్నికల సమయంలో ఏటా రెండు కోట్ల ఉద్యోగాలిస్తామని మోడీ.. ఇంటికో ఉద్యోగం ఇస్తామని కేసీఆర్ ప్రజల్ని భ్రమల్లోకి నెట్టారని ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు వచ్చాక కొత్త ఉద్యోగ, ఉపాధి కల్పన దేవుడెరుగు.. ఉన్న ఉద్యోగాలు, ఉపాధి మార్గాలు పూర్తిగా మూసుకుపోయాయని అన్నారు. గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా దేశంలోనూ రాష్ట్రంలోనూ కొత్తగా స్థాపించిన పరిశ్రమలు, ఉత్పాదక రంగ సంస్థలు ఏమీలేవు. ఇవి లేకపోగా కాంగ్రెస్ ప్రభుత్వాలు పారిశ్రామి, ఉత్పాదక, ఉత్పత్తి రంగాలను, వ్యవస్థలను ఏర్పాటు చేసింది. దేశానికి ఆర్థికంగా ఊతమిచ్చే సేవారంగాన్ని అత్యంత శక్తివంతంగా కాంగ్రెస్ ప్రభుత్వాలు తీర్చిదిద్దాయన్నారు. అన్నివర్గాల ప్రజలకు ఉద్యోగావకాశాలు కల్పించేలా వ్యవస్థలను ఏర్పాటు చేసింది. ఈ రెండు ప్రభుత్వాలు వచ్చాక వ్యవస్థలను విధ్వంసం చేయడంతో పాటు ప్రైవేటీకరణ పేరుతో రూల్ ఆఫ్ రిజర్వేషన్ ను కుట్ర పూరితంగా ఎత్తేస్తున్నాయని ఆరోపించారు. ఉద్యోగాలు లేకుండా చేయడంతో పాటు.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు వర్తించే రూల్ ఆఫ్ రిజర్వేషన్ ను తీసేసి.. ఆర్థికంగా, సామాజికంగా అణగదొక్కేందుకు చేస్తున్న కుట్రను అమలు చేస్తున్నాయని అన్నారు. బీజేపీ కేసీఆర్ లు అనుసరిస్తున్న విధ్వంస విధానాల వల్ల ఇప్పుడిప్పుడే ఆర్థికంగా సామాజికంగా ఎదుగుతున్న అట్టుడుగ వర్గాలన్నీ మళ్లీ పూర్తిగా 50 ఏళ్లకిందటి పరిస్థితుల్లోకి జారుకుంటున్నాయని దుయ్యబట్టారు. దేశాభివృద్ధి ఊతమివ్వడంతో పాటు అన్ని వర్గాల ప్రజల్ని ముందుకు నడిపించాల్సిన ప్రభుత్వాలు.. కొన్ని వర్గాలకు మాత్రమే దగ్గరతీస్తూ.. మిగిలి జాతుల్ని అణగదొక్కేస్తున్నాయని అన్నారు.



ఈ పరిస్థితుల్లో నిరుద్యోగుల కోసం, వెనకుబడ్డ సామాజిక వర్గాల రూల్ ఆఫ్ రిజర్వేషన్ ను కచ్చితంగా అమలు చేసేలా నిరుద్యోగ గర్జన నిర్వహించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. అందులో భాగంగానే కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగుల కోసం, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించేలా ఉద్యమిస్తోంది. నాడు 120 కోట్ల జనాభా ఉన్న సమయంలోనే ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించడంతో పాటు.. స్వయం ఉపాధి మార్గాలను కూడా ఏర్పాటు చేసి ఆర్థిక సాధికారతకు బాటలు చేసింది కాంగ్రెస్ అని గుర్తు చేశారు. నిరుద్యోగుల కోసం ఖమ్మం నగరంలో కాంగ్రెస్ పార్టీ నగారా మోగిస్తోంది. ఈ నెల 24న నిరుద్యోగ సభను కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తోంది. ఈ సభలో నిరుద్యోగులు, ఉద్యోగ, ఉపాధి కోల్పోయిన యువత, తల్లిదండ్రులు పెద్ద ఎత్తున తరలి రావాలని కాంగ్రెస్ పార్టీ తరఫున పిలుపునిస్తున్నామని, మళ్లీ 2023-24లో అధికారంలోకి వస్తే.. యువతకు ఉద్యోగాలు కల్పించడంతో పాటు.. నిరుద్యోగ భృతిని ఏర్పాటు చేసి ఆదుకుంటాం. జాబ్ క్యాలెండర్ విడుదల చేసి నియామకాలు చేపడతాం.. కాంగ్రెస్ చెప్పిందంటే.. చేస్తుందంతే.. ఇది మాట కాదు.. గతం చెప్పే సత్యమని అన్నారు. కావున పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఖమ్మంలో చేయబోవు నిరుద్యోగ నిరసన దీక్ష ఖమ్మం నగరంలోని 2 టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద ఎల్లందు క్రాస్ రోడ్ నందు పాదయాత్ర మొదలై పాత బస్టాండ్ ముందు ర్యాలీ ఉంటుందని, ఇట్టి పాదయాత్రలో వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు.

# మాటలతో రైతులను మోసం చేస్తున్నారు

- ధాన్యం తడిసిపోతున్న చీమకుట్టినట్లుగా లేదు
- రైతుల మేలు కంటే కాంట్రాక్టర్లు, మిల్లర్లకు మేలు చేయడమే మంచిదనుకుంటున్నారు
- వర్షాలు వస్తున్నాయని తెలిసిన పట్టించుకోవడం లేదు
- పంటను కొనుగోలు చేయకపోతే నిరసన దీక్షలు చేస్తాం
- విలేకర్ల సమావేశంలో ప్రభుత్వంపై మండిపడిన పీసీసీ సభ్యులు రాయల
- ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కాంగ్రెస్ నేతలు




(కూసుమంచి-విజయంన్యూస్)

రైతుల పండించిన పంటను కొనుగోలు చేయకుండా మోసపూరిత, మాయల మాటలతో టైంపాస్ చేస్తున్నారని, రైతులను నట్టేట ముంచేసే ప్రయత్నాలు చేస్తున్నారని పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు ఆరోపించారు. ధాన్యం కొనగోలు కేంద్రానికి రైతులు ధాన్యంను తీసుకొచ్చి 20 రోజులు దాటినప్పటికి కనీసం కనికరం లేకుండా ప్రభుత్వం, ప్రభుత్వాధికారులు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. శనివారం కూసుమంచి మండలంలోని పాలేరు గ్రామంలో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్నికాంగ్రెస్ పార్టీ, కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. ఎప్పుడు ధాన్యం తీసుకొచ్చారని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి పంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు ప్రభుత్వంపై మండిపడ్డారు. రైతు ప్రభుత్వం అని చెబుతున్న బీఆర్ఎస్ పార్టీ రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికి పట్టించుకోకుండా ఎందుకు నిమ్మకుంటుందో..? రైతులు అర్థం చేసుకోవాలన్నారు. రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని గొప్పలు చెబుతున్నమంత్రులు అకాల వర్షానికి పంట తడిసిపోయి రైతులు నష్టపోతుంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. గత కొద్ది రోజుల క్రితం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే, అధికారులు ఇప్పటి వరకు ఎందుకు కొనుగోలు చేయలేదో ప్రజలకు, రైతులకు సమాధానం చెప్పాలని అన్నారు. అకాల వర్షానికి వరిధాన్యం మొత్తం తడిసిపోయిన పరిస్థితి ఏర్పడిందని, సాయంత్రం అయితే వచ్చే గాలిదుమారానికి రైతులు బిక్కుబిక్కుమంటూ చికట్లో పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇంకా ఎన్నాళ్లు రైతులకు ఈ కష్టాలన్నారు. ప్రభుత్వం కానీ, అధికారులు కానీ, ప్రజాప్రతినిధులు పంట ఎంత తడిస్తే అంత మేలు జరుగుతుందేమోననే భావనలో ఉన్నట్లుగా తెలుస్తుందన్నారు. కాంట్రాక్టర్లకు మేలు చేయాలంటే ధాన్యం కొనుగోలు ఆలస్యమైతేనే బాగుంటుందని కాంట్రక్టర్లు చెప్పినట్లు అర్థమవుతుందన్నారు. అందుకే కావాలనే ఆలస్యం చేస్తున్నారని ఆరోపించారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోతే కచ్చితంగా రైతులకు అండగా ఉండి రైతుల కోసం దీక్షలు, ధర్నాలు చేయటానికి వెనకడుగు వేసేదేలేన్నారు.

### ఈనెల 24న ఖమ్మంలో జరిగే నిరుద్యోగ ర్యాలీని జయప్రదం చేయండి: రాయల

నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించకుండా 9ఏళ్ల నుంచి నాన్చుతున్న తెలంగాణ ప్రభుత్వం, కేంద్రప్రభుత్వంను నిలదిసేందుకు, నిరుద్యోగులకు అండగా ఉండేందుకు, అలాగే పేపర్ లీకేజీ నింధితులను తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరసన ర్యాలీ కార్యక్రమానికి శ్రీకారం చెట్టారు. అందులో భాగంగానే ఈనెల 24న ఖమ్మంలో జరిగే నిరసన ర్యాలీ కార్యక్రమానికి పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి హాజరువుతున్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మొక్కా శేఖర్ గౌడ్, ఉపాధ్యక్షులు నాగిరెడ్డి రమేష్ రెడ్డి, మండల నాయకులు యడవల్లి రాంరెడ్డి, పెంద్ర అంజయ్య,దాసరి వెంకన్న, బొంగా నాయక్, ఎన్ఎస్ యూఐ జిల్లా నాయకులు గుగులోతు మోహన్, బానోతు హరినాథ్,విజయ్ పాల్ రెడ్డి, నరేంద్ర రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రామక్రిష్ణ, పెద్దిరెడ్డి, రాజు తదితరులు హాజరైయ్యారు.



## నిరుద్యోగ నిరసన ర్యాలీని విజయవంతం చేయండి

### - ఖమ్మం నియోజకవర్గ సన్నాహక సమావేశంలోమాజీ పీసీసీ అధ్యక్షులు మాజీ రాజ్యసభ సభ్యులు వి హనుమంతరావు

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

ఈ నెల 24న ఖమ్మం పట్టణంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న నిరుద్యోగ నిరసన ర్యాలీ ని విజయవంతం చేయాలని మాజీ పీసీసీ అధ్యక్షుడు,మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంత్ రావు పిలుపునిచ్చారు. ఖమ్మం పట్టణంలోని రెడ్ హిల్స్‌లోని జావేద్ స్వగృహంలో ఖమ్మం నియోజకవర్గ సన్నాహక సమావేశం శనివారం మండల, నగర, పట్టణ డివిజన్ అధ్యక్షులతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వీహెచ్ హనుమంత్ రావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, పట్టణ కాంగ్రెస్ శ్రేణులకు నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆదేశానుసారం, సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క సూచన మేరకు సోమవారం ఖమ్మం పట్టణంలో జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరుద్యోగ నిరసన ర్యాలీ నిర్వహించనున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో, దేశంలో ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగులను మోసం చేస్తున్న తీరుకు నిరసనగా ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్న ఈ ర్యాలీ కి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. ఖమ్మం నియోజకవర్గ మండల, పట్టణంలో అన్ని డివిజన్‌ల అధ్యక్షులు, మాజీ, ప్రస్తుత కార్పొరేటర్లు, అభిమానులు, కార్యకర్తలు అనుబంధ సంఘాల నాయకులు అత్యధిక మంది పాల్గొని ఈ ర్యాలీ విజయవంతం చేయాలని కోరారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ...నేడు ప్రభుత్వాలతో ఏ ఒక్క వర్గం వారు సుఖ పడింది లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు, రైతుల దగ్గర నుంచి నిరుద్యోగుల వరకూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరితో నష్ట పోతున్నారని అన్నారు. నిరుద్యోగ యువత మేల్కొని కేసీఆర్‌నూ కూడా నిరుద్యోగి చేసేలా పోరాడాలని పిలుపునిచ్చారు. 24న నిరుద్యోగ నిరసన ర్యాలీ లో నిరుద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని కేసీఆర్ కు కనువిప్పు కలిగేలా చేయాలని కోరారు. పట్టణంలో ఇల్లందు క్రాస్ రోడ్ నుండి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి ముగింపు సభలో రేవంత్ రెడ్డి ప్రసంగించనున్నారని తెలిపారు. అన్ని కాంగ్రెస్ అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు, పాల్గొని ఈ ర్యాలిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రం నుండి తక్షణమే ప్రభుత్వం కొనుగోలు చేసి తరలించాలి

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా వరి రైతులు అకాల వర్షం కారణంగా వరి ధాన్యాన్ని తడటం మూలంగా నష్టపోవాల్సి వస్తుంది మార్చి చివరి వారం నుండి వరి పంట హార్వెస్టర్ కు వచ్చింది ఏప్రిల్ మొదటి వారంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం కారణంగా అనేకమంది రైతులు అకాలంగా వచ్చే వర్షాలకు తమ ధాన్యాన్ని అమ్ముకోలేకపోతున్నారని తెలంగాణ రైతు సంఘం నాయకులు ఆరోపించారు. దీని మూలంగా ఈదురుగాలను కారణంగా వర్షాల కారణంగా ఆరుగాలం కష్టపడి పండించిన పంటని రైతు సొమ్ము చేసుకోలేకపోతున్నాడు ఇది ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఇలా జరుగుతుందని గుర్తించి ముందు జాగ్రత్తలు తీసుకోపోవటం మూలంగా రైతులు తీవ్ర మానసిక ఒత్తిడికి ఆర్థిక నష్టానికి గురవుతున్నారని తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు మల్లెల సన్మత్ రావు అన్నారు. 22వ తారీకు రాత్రి కురిసిన వర్షం మూలంగా మల్లేపల్లి కొత్తూర పాలేరు నర్సిల్లగూడెం ప్రాంతాలలో తెలంగాణ రైతు సంఘం సిపిఎం పార్టీ సంయుక్తంగా రోడ్లమీద పోసి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలను పరిశీలించడం జరిగింది. తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షుడు తోటకూరి రాజు మాట్లాడుతూ కూసుమంచి మండలంలో సుమారుగా తొమ్మిది వేల ఎకరాలలో వరి పంట వేయటం ప్రతి ఎకరానికి 30 వస్తాల చొప్పున పంట రావటం మూలంగా వీటిని సకాలంలో ప్రభుత్వం సేకరించటం అనేది చాలా అవసరం గా ఉంది ముందు జాగ్రత్తగా బస్తాలు హమాలీలు లారీ పర్మిషన్లు మిల్లర్లతోటి ఒప్పందం కుదిరించుకోవటం ఇటువంటి ముందుగా ప్రభుత్వం చేసి ఉండాలి పంట వచ్చింది తర్వాత ఇవన్నీ చేయటంతో



అకాల వర్షం రావటంతో వరి ధాన్యం తడిసే పరిస్థితి వచ్చిందని వరి ఎకరానికి ఖర్చులు పోను 10000 మాత్రమే మిగలడానికి ఆవస్కారం ఉందని అవి సొంత రైతుకు మాత్రమే అయితే కౌలు రైతే అయితే అవి కూడా మిగలవని ఇటువంటి పరిస్థితుల్లో తక్షణం కొనుగోలు కేంద్రాలు వేగవంతంగా కొనుగోలు చేసి రైతును ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు మొక్కజొన్నలను మార్క్ఫెడ్ ద్వారా కింటా 1950 రూపాయలకు కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి ఎడవల్లి రమణారెడ్డి డిమాండ్ చేశారు మండలంలో సుమారుగా రెండు వేల ఎకరాలలో మొక్కజొన్న వేశారని ఇవి 1700 రూపాయలకి కి ప్రైవేట్ వ్యాపారస్తులు కొంటున్నారని ప్రభుత్వం మొక్కజొన్నకు కనీస మద్దతు ధర 1950 రూపాయలు ప్రకటించిందని ప్రైవేట్ వ్యాపారస్తులు తగ్గించుకొనటం కారణంగా ప్రతి రైతు క్వింటా మొక్కజొన్నలకు 250 రూపాయలు నష్టపోతున్న కారణంగా ప్రభుత్వం మార్క్ఫెడ్ ద్వారా స్థానిక మార్కెట్లో కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు తాళ్లూరి రవి, తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి గంగాధర్, మండల కమిటీ సభ్యులు వెన్ను ఉపేందర్, తెల్ల మేకర్ మాధవరావు, మాదాల చిన్న వెంకటేశ్వర్లు, వక్కంతల ప్రతాప్, చిట్టిపోతుల వెంకన్న పాల్గొన్నారు.